



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

గురువారం 07 ఆగష్టు 2025


## తెలంగాణ ఉద్యమ వీరులకు
# ఢిల్లీలో సీఎం ఘన నివాళి...

**పటాన్ చేరు మేజర్ న్యూస్**

బీసీ రిజర్వేషన్ల అమలు కోసం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన దీక్ష కార్యక్రమానికి వచ్చిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహనీయులు ప్రొఫెసర్ జయశంకర్, గద్దర్ కు ఘన నివాళులు



అర్పించారు.ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు గద్దర్ వర్ధంతిని పురస్కరించుకొని ఢిల్లీ తుగ్లక్ రోడ్ లోని సీఎం అధికారిక నివాసంలో మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. జయశంకర్ తెలంగాణ ఆత్మ, గద్దర్ ప్రజల గొంతు అని ముఖ్యమంత్రి వ్యాఖ్య, వారి ఆశయాలే ప్రభుత్వానికి మార్గదర్శకాలని స్పష్టం, ఉద్యమ నేతల త్యాగాలను తలుచుకుంటూ రాష్ట్ర అభివృద్ధి దిశగా పని చేస్తామన్న సీఎం,ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ఎమ్మెల్యేలు, జయ వీర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, రాజేష్ రెడ్డి, మల్ రెడ్డి, రంగారెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ముఖ్య నేతలతో కలిసి నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు.

## రీ సర్వే పైలెట్ ప్రాజెక్టుతో భూ సమస్యలకు
# శాశ్వత పరిష్కారం

- రిసర్వే ప్రాజెక్టులో అన్ని రికార్డులు జియో ట్యాగింగ్ చేయాలి.
- భవిత కేంద్రానికి ప్రత్యేక అవసరాల విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చూడాలి.
- ఆచార్య జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పించిన కలెక్టర్.
- ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరత రాకుండా చూడాలి.
- అందోల్ ఆర్డిఓ కార్యాలయం, భవిత సెంటర్లను తనిఖీ చేసిన కలెక్టర్.
- పి ప్రావిణ్య, జిల్లా కలెక్టర్.

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

భూముల రి సర్వే పైలట్ ప్రాజెక్టుతో భూ సమస్యలన్నీ శాశ్వతంగా పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ పి . ప్రావిణ్య అన్నారు. బుధవారం



అందోల్ ఆర్డీవో కార్యాలయాన్ని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ జిల్లా అధికారి ఐనేష్ తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ... భూముల రి సర్వే కోసం ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా జిల్లాలోని ఆందోల్ డివిజన్ వట్పల్లి మండల పరిధిలోని షాహేద్ నగర్ (గట్టుపల్లి) గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు.

ఈ సందర్భంగా రీ సర్వే పైలట్ ప్రాజెక్టు పురోగతిపై కలెక్టర్ సమీక్ష జరిపారు. రిసర్వే పైలెట్ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత తుది రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. పహానిలు, మోకాపై ఉన్న రైతుల వివరాలు, ల్యాండ్ అక్యుపేషన్ ప్రక్రియ

మిగతా 2 లో..

## ఇందిరమ్మ ఇండ్ల కోసమే
# సాండ్ బజార్

- విజ్ఞానాన్ని పెంపొందించేలా దివ్యంగులకు విద్యాబోధన ఉండాలి...
- అక్రమ ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవు:
- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**అందోల్ మేజర్ న్యూస్:**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లబ్దిదారులు ఇసుక కోసం ఏలాంటి ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం సాండ్ బజార్‌లను ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. బుధవారం అందోలు వద్ద ఏర్పాటు చేసిన సాండ్ బజార్‌ను ఆమె పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లకు తగిన మోతాదులో ఇసుక అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సాండ్ బజార్ నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే చట్టపరమైన చర్యలుంటాయని ఆమె హెచ్చరించారు.



మిగతా 2 లో..

# ఉద్యమానికి ప్రేరణ జయశంకర్

- జిల్లా కలెక్టర్ హైమావతి....

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.......**

తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు.బుదవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆచార్య కొత్త పల్లి జయశంకర్ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్



మిగతా 2 లో..

# రీ సర్వే పైలెట్ ప్రాజెక్టుతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం



(మొదటి పేజీ తరువాయి..)

భూముల రీమార్కులు వంటి అంశాలపై మినిట్ స్థాయిలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పైలట్ ప్రాజెక్టు ద్వారా భూసంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు ఆదేశించారు . భవిష్యత్తులో భూముల విషయంలో ఉన్న సందిగ్ధతకు ఈ రిసర్వే ప్రాజెక్టు ఒక తుది నివేదికల నిలవాలని కలెక్టర్ సూచించారు. రిసర్వే కు సంబంధించిన అన్ని రికార్డులు జియో ట్యాగింగ్ చేయడం, భూహక్కుల వివరాలు డిజిటల్ రూపంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్ డి ఓ కార్యాలయానికి వచ్చిన ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

***అందోల్ భవిత కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్....***

అందోల్ ఆర్డీవో కార్యాలయం సందర్శన అనంతరం కలెక్టర్ ప్రావిణ్య అందోల్ లోని భవిత కేంద్రాన్ని సందర్శించారు . ఈ సందర్శనలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు భవిత కేంద్రంలోని పిల్లలకు అందిస్తున్న , వైద్య ,విద్య, రవాణా, పునరావా స పరికరాల వంటి సౌకర్యాల వివరాలను సమీక్షించారు. బోధనా విధానాన్ని,విద్యార్థుల హాజరు రిజిస్టరు పట్టికను , ఆహార నాణ్యతను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. భవిత కేంద్రానికి విద్యార్థులు రెగ్యులర్ గా హాజరయ్యేలా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఫిజియోథెరపీ కౌన్సిలింగ్ స్పీచ్ తెరపి స్పెషల్ ఎడ్యుకేషన్ సపోర్టు లాంటి సేవలు సమర్థవంతంగా అందించాలని సూచించారు. ప్రతి విద్యార్థికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వారి అభ్యసన ప్రగతిని తరచూ మూల్యాంకనం చేయాలన్నారు.

***తెలంగాణ ఉద్యమంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిది....***

అందోల్ ఆర్డీవో కార్యాలయం లో నిర్వహించిన ఆచార్య జయశంకర్ జయంతి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య పాల్గొన్నారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాడి మల్లికార్జున స్వస్థ సాధనకు ఆచార్య జయశంకర్ మార్గదర్శి గా నిలిచారన్నారు. రైతుల కోసం నిరంతరం పోరాడిన ఆచార్య జయశంకర్ సేవలను ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించింది తెలంగాణ అభివృద్ధిలో ఆయన కలిగించిన ప్రేరణ గుర్తు చేశారు.

***సాండ్ బజార్ సందర్శించిన కలెక్టర్.....***

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అందోల్ డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సాండ్ బజార్ ను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇసుక సరఫరా పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లకు తగిన మోతాదులో ఇసుక అందించడంతో ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. అక్రమ రవాణాపై గట్టి చర్యలు తీసుకోని అవసరమైన కోట్ల డిమాండ్ కనుగొనండి ఇసుక సరఫరా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)మాధురి. జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్ సహాయ సంచాలకులు ఐనేష్ , ఆందోల్ ఆర్డీవో పాండు, ఆందోల్ తాసిల్దార్ మధుకర్ రెడ్డి, ఎంపీడీవో రాజేష్ కుమార్, ఐ ఈ ఆర్ పి అధికారి విజయ చారి, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కోసమే సాండ్ బజార్

(మొదటి పేజీ తరువాయి..)

విజ్ఞానాన్ని పెంపొందించేలా విద్యాబోధన ఉండాలి...

దివ్యాంగులలో వైకల్య సామర్థ్యాన్ని బట్టి విద్యాబోధన చేసి, వారిలో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు భవిత కేంద్రాలు ఎంతో దోహద పడతాయని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. జోగిపేటలోని భవిత కేంద్రాన్ని ఆమె ఆకస్మీకంగా తనిఖీ చేశారు. దివ్యాంగులకు విజ్ఞానాన్ని పెంపొందించే అంశాలను గూర్చి, విద్యా,వైద్యం, రవాణా, పునరావాస పరికరాల వంటి సౌకర్యాల వివరాలపై ఐఈఆర్పీలు దివ్య కుమారీ, విజయ చారీలను అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగులలో 21 రకాల అంగవైకల్యాలు ఉంటాయని, వాటికి అనుగుణంగా అర్థమయ్యే రితీలో విద్యాబోధన చేస్తామని కలెక్టర్‌కు వారు వివరించారు. అనంతరం కేంద్రంలోని రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. కేంద్రంలో చదువుకుంటున్న వారి ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు అందుతున్న సేవలపై ఆమె ఆరా తీశారు. భవిత కేంద్రంలోని 26 మంది విద్యార్థులు హజరు కాగా వారితో మాట్లాడి తరగతుల వివరాలను, విద్యాబోధన తీరును అడిగి తెలుసుకున్నారు. భవిత కేంద్రానికి రెగ్యులర్‌గా విద్యార్థులు హజరయ్యే విధంగా చర్యలు తీసుకొవాలన్నారు. ఫీజియోథేరపీ కౌన్సిలింగ్ స్పీచ్ తెరపి, స్పెషల్ ఎడ్యుకేషన్ సపోర్టు లాంటి సేవలను సమర్థవంతంగా అందించాలని ఆమె సూచించారు. భవిత కేంద్రానికి వచ్చే రోడ్డు మార్గాన్ని బాగుచేయించాలని ఆర్‌డీవో పాండును ఆదేశించారు. భవిత కేంద్ర భవనానికి చేపడుతున్న మరమ్మత్తు పనులను త్వరగా పూర్తి చేయాలని, అవసరమైతే మరిన్ని నిధులను కేటాయిస్తానని ఆమె హామీనిచ్చారు. అంతకుముందు ప్రోఫేసర్ జయశంకర్ జయంతి సందర్బంగా అందోలు ఆర్‌డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆడిషనల్ కలెక్టర్ మాధురి, సర్వే ల్యాండ్ రికార్డ్ సహాయ సంచాలకులు ఐనేష్, ఆర్‌డీవో పాండు, డిప్యూటీ తహశీల్దార్ మధుకర్‌రెడ్డి, ఎంపీడీవో రాజేష్ కుమార్‌లతో పాటు తదితరులు ఉన్నారు.

# ఉద్యమానికి ప్రేరణ జయశంకర్

(మొదటి పేజీ తరువాయి..)



ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, సిపిఓ దశరథ ఐ అండ్ పిఆర్ డివై ఈఈ భూపాల్ రెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధననే శ్వాసగా, ఆశయంగా భావించి తన జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన గొప్ప యోధుడు ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన తొలి ఉద్యమం అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన అనే లక్ష్యం ప్రజల్లో నీరుగారి పోకుండా తాను నిరంతరం మేధావులు, ఉన్నత విద్యావంతులు, యువకులు మరియు ప్రజలతో నిరంతరం సభలు సమావేశాలు నిర్వహిస్తూ జాగృతం చేసే తెలంగాణ మలి ఉద్యమానికి ప్రేరణగా నిలిచి ఎప్పటికీ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నాను.

## ఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసినస్థానిక ఎమ్మెల్యేకొత్త ప్రభాకర్ రెడ్డి...

మిరుదొడ్డి , మేజర్ న్యూస్.....



మండలానికి చెందిన మద్దెల నర్సవ్వ 7000,గజబీంకర్ నవీన్ 60000, చిన్నగారి రేణుక 15000,రంగమైన నర్సిములు 26000,పసులకాడి పర్శరాములు 33500,పూస కనుకయ్య17000 లకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం రోజున మండల కేంద్రంలో లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మెన్ బక్కివెంకయ్య చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుకూరి లింగం,తుమ్మల బాల్ రాజ్,గొట్టం బైరయ్య, వల్లాల సత్యనారాయణ, హైమద్,రాజేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.


## కేంద్రం పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించిన చేర్యాల మండల అధ్యక్షుడు వడ్లకొండ సంజీవులు గౌడ్.

చేర్యాల మేజర్ న్యూస్.....

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం నాగపురి గ్రామంలో చేర్యాల మండల అధ్యక్షుడు వడ్లకొండ సంజీవులు గౌడ్ అధ్యక్షతన చేర్యాల మండల ఉపాధ్యక్షులు కేతోజు చంద్రశేఖర్ చారి ఆధ్వర్యంలో నాగపురి గ్రామంలో బిజెపి పార్టీ తలపెట్టిన ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షుడు కార్యక్రమంలో భాగంగా ఈరోజు నరేంద్ర మోడీ గారు గ్రామ పంచాయతీలకు ఇస్తున్న నిధుల విషయంలో కేంద్రం నుండి వస్తున్న పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది , మరియు కాంగ్రెస్ గవర్నమెంట్ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలం గడుపుతుందని గ్రామాల యొక్క అభివృద్ధిని గాలికి గాలికి వదిలేసి స్థానిక ఎలక్షన్ నిర్వహించకుండా కాలయాపన చేస్తుందని ప్రజలకు తెలియజేయడం జరిగింది రానున్న స్థానిక ఎలక్షన్లలో మన గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకోవాలంటే బిజెపి పార్టీకి ఓటు వేయాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగపురి గ్రామ బిజెపి నాయకులు కేతోజు సాయికుమార్ చారి, ఆవుల సందీప్, ఆవుల నవీన్ కుమార్, దేవులపల్లి శ్రీకాంత్, సట్టా మల్లికార్జున్, కురాకుల అర్జున్ , చెన్నమల్లు రాజు, బండ కింది నరసింహులు పాల్గొనడం జరిగింది.

# ఉద్యమ కారుడు సమాజ సేవకుడు మల్లేపల్లి ముద్దుబిడ్డకు గౌరవ డాక్టరేట్

## ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం
## పేదలకు వైద్య సహాయం
## తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారుడికి గౌరవం


ASIA VEDIC INTERNATIONAL CULTURE AND RESEARCH SPOORTHY ACADEMY
H.No. E-2/38-A IIIrd Floor, Chanakya Place Part -I, Uttam Nagar, New Delhi, West Delhi -110059
Approved by Government of India
International Accreditation Organization (IAO)
ISO 9001: 2015 Quality Management System EQG/2402HP/1706
Unit of UGFT Regd. Under NITIAAYOG Govt. of India DL/2024/0450260
Under Register Minister of Corporate Affairs Govt. of India U80100DL2024NPL434450
Minister of MSME Govt. of India, DL-11-0101671
Ministry of Social Justice and Empowerment, Govt. of India, DL/00039152
ASIA INTERNATIONAL CULTURE RESEARCH UNIVERSITY
International Accreditation Organization IAO (USA)

Date: 07.07.2025

To:
Mr/Ms/Mis : ALI REDDY GARI NARSIMHA REDDY

Award of Honor's

We are pleased to inform you that in receipt of your application and profile has been approved by the management of ASIA VEDIC INTERNATIONAL CULTURE AND RESARCH SPOORTHY ACADEMY (Asia International Culture Research University) after scrutinizing your profile and application, we have decided to felicitate you with Honorary Doctorate Award in the category of DOCTORATE IN SOCIAL SERVICES AND YOUTH DEVELOPMENT. On the occasion of Academy. (This program details will be informed shortly) at 30 Aug, 2025, south India, wishing you.

All The Best
Authorised signatory

**కొండాపూర్ మేజర్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన ఆయిల్ రెడ్డి నరసింహారెడ్డి సామాజిక సేవలో తనదైన ముద్ర వేసిన వ్యక్తిత్వం. పేదల బతుకుల్లో వెలుగు నింపేందుకు ఎన్నో మార్గాల్లో సేవ చేస్తూ, తన గ్రామానికే గర్వకారణంగా నిలిచిన నరసింహారెడ్డికి గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రకటించబడింది. ఈ అవార్డు ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ వారు, ఆగస్టు 30న నాంపల్లిలోని సురవరం ప్రతాప్ రెడ్డి యూనివర్శిటీలో ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఆకుల రమేష్, ప్రొఫెసర్ థామస్, . సినీ నటుడు ఘర్షణ శ్రీనివాస్, దర్శకుడు మల్లు రమేష్, జూబ్లీహిల్స్ అభ్యర్థి ఆకుల మంజుల వంటి గౌరవనీయులు హాజరవుతారు.

**సేవల స్ఫూర్తిగా నరసింహారెడ్డి**

ఆడపిల్లల పెళ్లిళ్లకు పుస్తె మెట్టల పంపిణీ, దేవాలయాల నిర్మాణాలకు . విరాళాలు, పేదవారికి వైద్య సహాయం, దహన సంస్కారాల ఖర్చులు సేవా లు ఆయనను మానవతావాదిగా నిలిపింది. ఉద్యమకాలంలో తెలంగాణకు అండగా నిలిచిన యువనాయకుడిగా, పండుగల సమయాల్లో పేదలకు బట్టలు పంచుతూ సమాజ సేవలో దూసుకెళ్తున్నారు.

***"ఇది నాకు మరింత బాధ్యత" ఆయిల్ రెడ్డి నరసింహారెడ్డి స్పందన***

ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ "నేను చేస్తున్న సేవల్ని గుర్తించి డాక్టరేట్ అవార్డు ఇవ్వడం నాకు గౌరవం మాత్రమే కాదు, మరింత బాధ్యతను సైతం ఇచ్చింది. ఇలానే ప్రజల కోసం జీవిస్తాను. మరెందరో యువత సమాజానికి సేవలందించాలి. అదే నా ఆశయం."

***స్ఫూర్తిదాయక వ్యక్తిత్వం యువతకు ఆదర్శంగా నిలిచే నాయకుడు***

అతని జీవన ప్రయాణం ప్రతి యువకుడికి మార్గదర్శకంగా నిలుస్తుంది. సేవా మార్గంలో నడవాలనుకునే వారికి ఆయిల్ రెడ్డి నరసింహారెడ్డి నిజమైన స్ఫూర్తి.

## నవవధువు వివాహానికి పుస్తే మట్టెలు అందజేత

**మర్కుక్ మేజర్ న్యూస్:**



మండల కేంద్రంలో బుదవారం నవ వధువు సుష్మ వివాహానికి పుస్తె మట్టెలు అందజేసి ఆశీర్వదించిన మర్కుక్ మండల బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్, ఈ సందర్భంగా నవ వధువు బంధువులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ కు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పెంబర్తి లక్ష్మీ భాష,దంపతులు, మర్కుక్ తాజా మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్, వెంకటేశం, రాకం బాబు, కృష్ణ, రాజు, రాములు, తదితరులు పాల్గొన్నారు

## ఆచార్య కొత్తపల్లి జయశంకర్ గారి 91వ జయంతి

**రామచంద్రపురం మేజర్ న్యూస్**



భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎల్లాజీ కాలనీలో జయశంకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, ఎల్.ఐ.జీ కాలనీ అధ్యక్షులు యాదగిరి రెడ్డి, మాజీ అధ్యక్షులు నారాయణ రెడ్డి, బి.ఆర్.ఎస్ సర్కిల్ యూత్ ప్రెసిడెంట్ నరసింహ, మహిళా అధ్యక్షురాలు రాణి యాదవ్, మైనార్టీ సెక్రటరీ గౌస్, మైనార్టీ నాయకులు కుతుబుద్దీన్, అబ్బు, బి.ఆర్.ఎస్ నాయకులు జైపాల్, వెంకట్ రెడ్డి, షాబుద్దీన్, నరేష్, రాకేష్, మహేష్, నిర్మల తదితరులు పాల్గొన్నారు. ఆచార్య జయశంకర్ గారి సేవలు, తెలంగాణ ఉద్యమానికి అందించిన ప్రేరణను ఈ సందర్భంగా నాయకులు గుర్తుచేసుకున్నారు.

## బరోసా కల్పించిన బాల్యమిత్రులు.......

**మిరుదొడ్డి, మేజర్ న్యూస్.....**

మండల కేంద్రానికి చెందిన చెక్క బిక్షపతి వ్యవసాయ పనుల నిమిత్తం పొలం దగ్గరికి వెళ్లి అకాల మరణం చెందిన కారణంగా బుధవారం రోజున మృతుని కుటుంబ సభ్యులను 2002 విద్యాసవత్సరానికి చెందిన



పదవతరగతి బాల్య స్నేహితులు పరామర్శించారు. అనంతరం మృతుని కుమార్తె చెక్క దివిష పేరు పైన సుకన్య సమృద్ధి యోజన స్కీమ్ పై పోస్ట్ ఆఫీస్ లో 1,20,000 డిపాజిట్ చేసి మృతుని కుటుంబానికి బరోసా కల్పించారు. ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ అందరితో కలుపుగోలుగా ఉంటూ అకాల మరణం చెందడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తామని మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు ఎలుముల శేఖర్,ఎలుముల కుమార్, కూచంగారి రవి,నేరండ్ల స్వామి,పయ్యావుల సంతోష్,సాన నాగరాజు తో పాటు బారాస నాయకులు విద్యాసాగర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**రేగోడు మేజర్ న్యూస్:**



తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దత్త రెడ్డి ఆధ్వర్యంలో రేగోడులో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమంలో చేపట్టిన సేవల గురించి తాసిల్దార్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో గిర్దవార్ లు ఫెరోజ్ ,విజయలక్ష్మి, సిబ్బంది లక్ష్మణ్, రాములు, మాజీ ఎంపీటీసీ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహనీయులకు ఘన నివాళులు

**రామాయంపేట మేజర్ న్యూస్**




నిజాంపేట మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొమ్మట బాబు ఆధ్వర్యంలో మహనీయులు ప్రొపె .సర్ జయశంకర్ జయంతి,ని అలాగే ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్, ప్రజాయుద్ధ నౌక గద్దర్ వర్ధంతి వేడుకలు జరుపుకోవడం గొప్ప విషయం అన్నారు.మహనీయుల ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సుధాకర్, ఇంటర్నేషనల్ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర ఇన్చార్జ్ భూంపల్లి భీమ్ రావు, కాంగ్రెస్ నాయకులు చల్మేటి శివప్రసాద్,అందే స్వామి, భూపతిరెడ్డి,భాను, మురళి,సందీప్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ ఆశయాలే స్ఫూర్తి

**జయంతి సభలో డిఆర్ఓ, పద్మజ రాణి.**




**సంగారెడ్డి మేజర్ న్యూస్ ......**

తెలంగాణ భావజాతక నేత, విద్యావేత్త ఆచార్య జయశంకర్ గారి 91వ జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ పద్మజ రాణి మాట్లాడుతూ.ఆచార్య జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పేర్కొన్నారు . అదే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అవుతుందని పిలుపునిచ్చారు. ప్రతీ ఉద్యోగి, పౌరుడు ఆయన్ను స్ఫూర్తిగా తీసుకొని పని చేస్తే, అదే నిజమైన నివాళి అవుతుంది అని పేర్కొన్నారు. కలెక్టరేట్ ఏఓ ఆంథోనీ, రెవెన్యూ తదితర శాఖల అధికారులు, ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాల ఏర్పాటు

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల పరిధిలోని కాసీంపూర్ తాండ గ్రామంలో జగదాంబ సేవలాల్ మహారాజ్ ఆలయానికి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, సహకారంతో 10 విద్యుత్ స్తంభాలు మంజూరు చేయడం జరిగిందని మండల యూత్ అధ్యక్షులు రామచందర్ నాయక్ అన్నారు. గ్రామంలో నూతనంగా నిర్మించబడుతున్నటువంటి సేవలాల్ మహారాజ్ ఆలయానికి ఎమ్మెల్యే విద్యుత్ స్తంభాలకు కృషి చేసినందుకు తండా ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోగ్రామ అధ్యక్షులు గోపాల్, ఉపాధ్యక్షులు రాజు,రమేష్,సేవా,వికాస్ మంగ్య,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నైపుణ్యంతో పాటు క్రమశిక్షణ అవసరం..

## లైన్స్ క్లబ్ వైస్ గవర్నర్ విజయలక్ష్మి..

**రామాయంపేట మేజర్ న్యూస్**

విద్యార్థులకు నైపుణ్యంతో పాటు సామాజిక స్పృహ కలిగి ఉండాలని లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 వైస్ గవర్నర్ మురుసుపల్లి విజయలక్ష్మి అన్నారు. మంగళవారం నాడు రామాయంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో డాక్టర్ టీవీపి చారి లక్ష రూపాయల వ్యయంతో చేయించిన ఫర్నిచర్ ను విద్యార్థులకు ఆమె పంపిణీ చేశారు.. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ యువతకు అన్ని రంగాల్లో మంచి భవిష్యత్తును చూపించే వ్యక్తి బడిపంతులు అని కొని యాడారు. విద్యార్థులు చదువు విషయంలో ఒక ప్రణాళిక బద్దంగా పోవాలని సూచించారు.. అప్పుడే వారు అనుకున్న ఆశయాలను సాధించ గలుగుతారని తెలిపారు.. ప్రపంచంలో జరుగుతున్న అన్ని విషయాల గురించి తెలుసుకోవాలని ఉద్బోధించారు.. గ్రామీణ ప్రాంతాల నుంచి యువత సివిల్ సర్వీసెస్ కు ఎక్కువగా ఎంపిక అవుతున్నారని, లైన్స్ క్లబ్ ద్వారా ప్రపంచ దేశాలను ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని ఆమె తెలిపారు.. సమావేశానికి అధ్యక్షుత వహించిన బాజీ మున్సిపల్ కౌన్సిలర్, స్థానిక లైన్స్ అధ్యక్షుడు, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ గత 36 సంవత్సరాలుగా స్థానిక లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు తెలిపారు. పర్యావరణ పరిశుభ్రత విషయములో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్లు యాదగిరి తెలిపారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహాయ సహకారాలతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవసరమయ్యే మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం లైన్స్ క్లబ్ మాజీ డాక్టర్ టీవీ. పురుషోత్తమచారి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ విద్యానభ్యసించాలని కోరారు. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరికి దయాగుణం ఉండాలని. అందరూ సేవా తత్పరతను కలిగి ఉండాలని కోరారు. లైన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శి ఏలేటి రాజశేఖర్ రెడ్డి, రీజియన్ చైర్మన్ సంజయ్ గుప్తా మాట్లాడుతూ క్లబ్బు ఆధ్వర్యంలో విరివిగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ, అవయవ దానంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్ జిల్లా చైర్మన్ వంగరి కైలాసం, జోన్ చైర్మన్ మల్లేశం, క్లబ్బు కార్యదర్శి జీడి తిరుపతి పి ఆర్ ఓ అజ్గర్,తో పాటు డాక్టర్ సుభాష్ రెడ్డి, చంద్రమౌళి, దారం రమేష్, మద్దెల రమేష్, శివకుమార్, మద్దెల సత్యం, లెక్చర్లు పాల్గొన్నారు.




## సదాశివపేటలో ఎలైట్ డయాగ్నస్టిక్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



సదాశివపేటలో బుధవారం ఉదయం ఎలైట్ డయాగ్నస్టిక్స్ ను స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ వైద్యం నిమిత్తం వేరే ప్రాంతానికి వెళ్లకుండా మన సదాశివపేట లోని ఆధునికమైన పరికరాలతో ఏర్పాటు చేసిన కిరణ్ గౌడ్ భావన లను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రశంసించడం జరిగింది. పేదవారికి తక్కువ ధరకే వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. అనంతరం ఇలైట్ డయాగ్నస్టిక్స్ నిర్వాహకులు కిరణ్ గౌడ్ భావనలు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు శాలువా వేసి పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింత సాయినాథ్, కాసాల బుచ్చిరెడ్డి, రాములు గౌడ్, సుధీర్ రెడ్డి, పెద్ద గొల్ల ఆంజనేయులు, భాస్కర్ గౌడ్, భరత్ గౌడ్, వీరేశం, మోబిన్, బరాడి శివ తదితరులు పాల్గొన్నారు.

## కౌడిపల్లి మండలంలో మొత్తం 2504 బస్తాల యూరియా అందుబాటులో ఉన్నాయి:

**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**



కౌడిపల్లి మండలంలో మొత్తం 2504 బస్తాల యూరియా అందుబాటులో ఉన్నాయనీ మండల ఏఓ స్వప్న పేర్కొన్నారు. ఎరువుల అమ్మకాలు ఈపోస్ యంత్రం ద్వారా జరగాలి కాబట్టి రైతులు తమ ఆధార్ కార్డు తీసుకురావాలని ఏఓ అన్నారు. అలాగే మండంలోని మొహమ్మద్ నగర్ ఎరువుల డిపోలో యూరియా నిల్వల తనిఖీ చేయడం జరిగిందనీ ఈ సందర్భంగా తెలియజేశారు.

## జయశంకర్ జయంతి వేడుకలు...

**పటాన్ చేరు మేజర్ న్యూస్**



పటాన్ చేరు పట్టణ పరిధిలో ఏర్పాటు చేసిన తెలంగాణ, సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు, కాంస్య విగ్రహానికి పూల మాలలు, వేసి నివాళులు అర్పించిన స్థానిక శాసన సభ్యులు,గూడెం మహి పాల్ రెడ్డి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ పోరాట వీరుడికి నివాళులు అర్పించడం జరిగింది. జయశంకర్ ఆశయాలపై యువతకు చైతన్యం. జయశంకర్ సేవలు స్మరిస్తూ రాష్ట్రవ్యాప్తంగా వేడుకలు, విద్య వేత జయశంకర్ సేవలు చిరస్మరణీయం,ఈ కార్యక్రమంలో బిక్షపతి, గూడెం మధుసూదన్ రెడ్డి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో పారిశుద్ధ పనులను పరిశీలించిన ఎంపీడీవో..

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల పరిధిలోని నగరం గ్రామంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా మండల ఎంపిడిఓ రాజిరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.గ్రామంలో జరుగుతున్న డ్రై డే పనులను పర్యవేక్షించి నీటి నిల్వలు ఉన్న చోట దోమల లార్వాలు పెరగకుండా ప్రతి వారానికి ఒకసారి నీటి తొట్టెలు శుభ్రం చేసుకోవాలని గ్రామస్థులకు సూచించారు.వర్ష కాలం దృష్ట్యా వ్యాధులు రాకుండ గ్రామంలో మురికి కాలువల వెంబడి మాలతియాన్ పౌడర్ ను చల్లించుట జరుగుతున్నదని అలాగే గడ్డి మందును కూడా స్ప్రే చేయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్, అంగన్వాడీ టీచర్ స్వప్న, ఆశ వర్కర్ స్వప్న, గ్రామ కాంగ్రెస్ నాయకులు గుగ్లోత్ దేవేందర్, మహిళా సంఘం సభ్యులు జ్యోతి, రజిత, మానస గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షం మాటున పలు పరిశ్రమలు విష వాయువులు విడుదల

**జిన్నారం మేజర్ న్యూస్:**

గడ్డపోతారం మున్సిపల్, బొల్లారం మున్సిపల్ పరిధిలోని పారిశ్రామిక వాడలో వర్షం మాటున పలు పరిశ్రమలు పెద్ద ఎత్తున విష వాయువులను ఫ్యాక్టరీ పొగ గొట్టాల ద్వారా వాతావరణం లోకి వాయు కాలుష్యం విడుదల చేస్తున్నారు. పరిశ్రమల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెద్ద ఎత్తున విడుదలైన విష వాయువులు సామాన్య ప్రజల ఆరోగ్యాలతో పాటు పర్యావరణానికి ఎంతో హాని కలుగుతుందని స్థానిక ప్రజల ముక్కుపూటలు అదిరేలా పలు పరిశ్రమలు విషవాయులు వదులుతున్నారని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమల యదేచ్ఛగా బహిరంగ ప్రదేశాలలో విషవాయువుల, వాయు కాలుష్యం విడుదల చేయడంపై అధికారులు తక్షణమే బాధ్యులైన పరిశ్రమల పై తగు విధంగా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని పారిశ్రామిక వాడ ప్రజలు కోరుతున్నారు



## ధనోపకరణాలతో బోధన చేయాలి

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్**

పాఠ్యాంశానికి సంబంధించిన బోధనోపకరణాలతో బోధన చేస్తే విద్యార్థులకు సులభంగా అర్థమవుతుందని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. కుకునూరుపల్లి మండలంలోని బొప్పాయిపల్లి ప్రాథమిక పాఠశాలను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పీరియడ్ ప్లాన్ ప్రకారం టిఎల్ఎం ప్రదర్శిస్తూ అర్థవంతమైన బోధన అందిస్తే విద్యార్థులకు ఎప్పటికీ గుర్తుండిపోతుందన్నారు. దానితో ప్రాక్టికల్ అనుభవం ఏర్పడి పాఠ్యాంశాలు గుర్తుండిపోతాయన్నారు. టిఎల్ఎం తో విద్యార్థులకు సులభంగా అర్థమవుతుందని పేర్కొన్నారు. నో కాస్ట్ లో కాస్ట్ తో తయారుచేసి విద్యార్థుల ప్రత్యక్ష అనుభవాన్ని కల్పించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అశ్విని టిఎల్ఎం ద్వారా బోధించిన అంశాన్ని పరిశీలించారు. ఆయన వెంట సిఆర్పి సంతోష్, ఉపాధ్యాయులు ఉన్నారు.



## రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి..

**రామాయంపేట మేజర్ న్యూస్**

రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి చెందిన సంఘటనమంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఈ మేరకు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నిజాంపేటకు చెందిన పంజా ప్రశాంత్, అతని భార్య కుమారునితో బైక్ పై కామారెడ్డి జిల్లా బిక్నూర్ నుండి నిజాంపేటకు వస్తున్న క్రమంలో పెద్ద మల్లారెడ్డి వద్ద గుంతలో బైక్ పడడంతో అతని కుమారుడు శశివర్ధన్ ఎగిరిపోయి కిందపడడంతో తలకి తీవ్ర గాయాలు అక్కడికక్కడే మృతి చెందాడు. బాలుడు మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ఇండ్ల నిర్మాణాలకు పర్మిషన్లు ఇవ్వాలని ధర్నా

**ఆఫీస్ ముందు బైఠాయించి ఆందోళన చేయడంతో**

**ఇండ్ల నిర్మాణానికి పర్మిషన్లు ఇవ్వడానికి పంచాయతీ కార్యదర్శి హామీ**

**ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చిన వారందరికీ ఇండ్ల నిర్మాణాలకు పర్మిషన్లు ఇచ్చేవరకు పేద ప్రజలకు అండగా సిపిఎం పోరాటం**

**సిపిఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్**



**కొండాపూర్ మేజర్ న్యూస్**

ఇండ్ల స్థలాల పొజిషన్ కలిగి పట్టా సర్టిఫికెట్లు ఉన్న వారికి ఇంటి నిర్మాణాలకు పర్మిషన్లు ఇవ్వాలని గంగారం పంచాయతీ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా పంచాయతీ ఆఫీస్ ముందు బైఠాయించి పెద్ద ఎత్తున ఆందోళన .. పంచాయతీ కార్యదర్శిని ఇళ్ల స్థలాల పట్టాలి ఇచ్చి పొజిషన్ చూపెట్టి రెండు సంవత్సరాలైనా ఎందుకు ఇండ్ల నిర్మాణానికి పర్మిషన్లు ఇవ్వడం లేదని నిలదీశారు.. పర్మిషన్లు ఇచ్చేంతవరకు ఆందోళన విరమించమని అనడంతో పంచాయతీ కార్యదర్శి తహసిల్దార్ గారితో ఫోన్లో మాట్లాడి. ఇండ్ల స్థలాల పట్టాలు ఉన్నవారు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకుంటే పర్మిషన్ ఇస్తామని, ఆగస్టు 15 తర్వాత తహసీల్దారు వచ్చి పరిశీలిస్తారని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ... గంగారం గ్రామంలోని సర్వే నెంబర్ 1,5,243లో గల ప్రభుత్వ భూమిలో నిరుపేదలకు సుమారు 100 మందికి రెండు సంవత్సరాల క్రితం ప్రభుత్వ అధికారులు ఇండ్ల స్థలాలకు పట్టాలిచ్చి పొజిషన్ చూపెట్టారని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఇంటి నిర్మాణం కోసం పర్మిషన్లు ఇవ్వాలని కోరగా నిర్లక్ష్యం చేయడంతో ఆందోళన చేయవలసి వస్తుందని అన్నారు. ఈ గ్రామంలోని మూడు సార్లు ఇండ్ల స్థలాలు పట్టాలి ఇచ్చి వాటి కాలపరిమితి అయిపోయిందనే సాకుతో పట్టాలని రద్దుచేస్తూ నిరుపేద ప్రజలకు మోసం చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం పట్టాలున్న వారందరికీ ఇండ్ల నిర్మాణం కోసం పర్మిషన్లు వెంటనే ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.. ఆ స్థలాలలో ఇందిరమ్మఇంటి నిర్మాణం కొరకు వెంటనే పర్మిషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే. రాజయ్య, మండల కమిటీ సభ్యులు బాబురావు, ప్రవీణ్, గ్రామస్థాయి నాయకులు సాల్మన్, ప్రశాంత్, గ్రామస్తులు ఆంజనేయులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

## జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**అందోల్ మేజర్ న్యూస్**

భూముల రి సర్వే పైలట్ ప్రాజెక్టుతో భూ సమస్యలన్నీ శాశ్వతంగా పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ పి . ప్రావిణ్య అన్నారు. బుధవారం అందోల్ ఆర్డీవో కార్యాలయాన్ని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ జిల్లా అధికారి ఐనేష్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ భూముల రి సర్వే కోసం ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా జిల్లాలోని ఆందోల్ డివిజన్ వట్పల్లి మండల పరిధిలోని షాహేద్ నగర్ (గట్టుపల్లి) గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిందని, రిసర్వే పైలెట్ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత తుది రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. పహానిలు, మోకాపై ఉన్న రైతుల వివరాలు, ల్యాండ్ అక్యుపేషన్ ప్రక్రియ భూముల రీమార్కులు వంటి అంశాలపై మినిట్ స్థాయిలో సమీక్ష నిర్వహించారు. పైలట్ ప్రాజెక్టు ద్వారా భూసంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు ఆదేశించారు . భవిష్యత్తులో భూముల విషయంలో ఉన్న సందిగ్ధతకు ఈ రిసర్వే ప్రాజెక్టు ఒక తుది నివేదికల నిలవాలని సూచించారు. రిసర్వే కు సంబంధించిన అన్ని రికార్డులు జియో ట్యాగింగ్ చేయడం, భూహక్కుల వివరాలు డిజిటల్ రూపంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)మాధురి. జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్ సహాయ సంచాలకులు ఐనేష్ , ఆందోల్ ఆర్డీవో పాండు, ఆందోల్ తాసిల్దార్ మధుకర్ రెడ్డి, ఎంపీడీవో రాజేష్ కుమార్, ఐ ఈ ఆర్ పి అధికారి విజయ చారి, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కుకునూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 108 అంబులెన్స్.......

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్**



వారం రోజుల క్రితం కుకునూరు పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ హైమావతికి నేటి దినపత్రిక సూర్య రిపోర్టర్ కుకునూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 108 అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేయగా కలెక్టర్ వెంటనే స్పందించి బుధవారం 108 అంబులెన్సులు కేటాయించారు. కలెక్టర్ కు పలువురు ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సిబ్బందితో కలిసి డాక్టర్ అఖిల ప్రసవాలు చేశారు. ఆమె ఇన్చార్జి తీసుకున్నప్పటి నుండి 9 ప్రసవాలు చేశారు. వారి కుటుంబ సభ్యులు బంధువులు డాక్టర్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.




# సబ్ స్టేషన్ కు శంకుస్థాపన...

**పటాన్ చేరు మేజర్ న్యూస్**

**నూతన అధ్యాయానికి శ్రీకారం...**

**స్థానికులకు విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కార మార్గం...**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



పటాన్ చేరు మండల పరిధిలోని లక్డారం గ్రామంలో , మూడు కోట్ల 76 లక్షల రూపాయల వ్యయంతో, చేపట్టనున్న 33/11 కెవి, సబ్ స్టేషన్ నిర్మాణ, పనులకు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామానికి విద్యుత్ అవసరాలను తీర్చేందుకు కొత్త సబ్ స్టేషన్ పనులకు శ్రీకారం, కొత్త సబ్టేషన్ ద్వారా గ్రామాలకు లబ్ధి, అధిక లోడు తక్కువ వోల్టేజ్ సమస్యలకు పరిష్కారం, త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు, అందుబాటులోకి తేవాలని ఆయన లక్ష్యం, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం, చుడతానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి, పాండు విద్యుత్ శాఖ ఏడి తులసిరాం దశరథ్ రెడ్డి శ్రీనివాస్ మేరాజ్ ఖాన్ రామకృష్ణ రవి తదితరులు పాల్గొన్నారు.

# అమెరికన్ సామ్రాజ్య వాలిదం నశించాలి.

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

అమెరికా సామ్రాజ్యవాదం నశించాలని సోషలిస్టు క్యూబా దేశంపై అమెరికా యొక్క ఆధిపత్యం నశించాలని క్యూబా దేశానికి సంఘీభావంగా ప్రజాతంత్ర వాదులు వామపక్షవాదులు ప్రతి ఒక్కరు అండగా నిలబడాలని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ అన్నారు ఈరోజు సోషలిస్టు క్యూబా దేశానికి సంఘీభావంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించడం జరిగింది అన్నారు ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న అమెరికా దేశం తన యొక్క ఆధిపత్యం నిలుపుకోవడానికి వ్యాపారం పేరుతో అనేక దేశాల మీద దాడులు చేస్తుంది అన్నారు. అమెరికా దేశం తన దేశాలకు ఎగుమతులు అయ్యే వస్తువుల పైన అనేక రేట్లు టారిఫ్ విధిస్తుంది అన్నారు అమెరికాకు 90 కిలోమీటర్ల దూరంలో ఉన్న సోషలిస్ట్ క్యూబా దేశంపై అనేక రకాలుగా దాడులు చేస్తుంది అన్నారు ఆ దేశాన్ని లొంగదీసుకోవడానికి చేయని ప్రయత్నం లేదు అని అన్నారు దేశ అధ్యక్షుని గతంలో అనేక సార్లు చంపడానికి ప్రయత్నం చేసింది అన్నారు ప్రజల సహకారంతో క్యూబా దేశం సోషలిస్టు దేశంగా కొనసాగుతుంది అన్నారు సోషలిస్టు దేశాన్ని నాశనం చేయాలని అమెరికా సామ్రాజ్యవాదం కుట్రలు ఇక సాగవని ఆయన అన్నారు క్యూబా దేశానికి సంఘీభావంగా విరాళాలు సేకరించడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అశోక్ మల్లేశం ఆనంద్ నర్సింలు పవన్ తదితరులు పాల్గొన్నారు



# ఎస్సీ సెల్ నాయకుడికి ఆసరాగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్:

## వైద్యం ఖర్చులు భరిస్తానన్న హామీ



**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

సదాశివపేట టౌన్ బిఆర్ఎస్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ నర్సింలు అనారోగ్యంతో సంగారెడ్డి గోకుల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ బుధవారం హాస్పిటల్‌కు వెళ్లి ఆయనను పరామర్శించారు.నర్సింలు ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లతో మాట్లాడి తెలుసుకున్న ఎమ్మెల్యే, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. “నువ్వు అధైర్యపడకూడదు. మేము నీ వెంట ఉన్నాము” అంటూ భరోసా కల్పించారు.తదుపరి, హాస్పిటల్‌కు అయ్యే మొత్తం ఖర్చును తానే భరిస్తానని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు ప్రకటించడంతో కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట డా. శ్రీహరి, ఆర్. వెంకటేశ్వర్లు, ప్రభాకర్, శ్రీధర్ రెడ్డి, గోవర్ధన్ నాయక్, మధుసూదన్ రెడ్డి, ఎర్రోళ్ల చిన్న, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# రాయపోల్ మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

జిల్లా పరిధిలోని రాయపోల్ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ హైమావతి బుధవారం రోజున పలు పర్యటనలు చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అటెండెన్స్ రిజిస్టర్, ఓ పి రిజిస్టర్, విసిట్ రిజిస్టర్ వెరిఫై చేశారు. డాక్టర్ దుబ్బాక లో మీటింగ్ వెళ్లారని సిబ్బంది తెలపగా స్థానిక అధికారులతో మాట్లాడి నిజనిర్ధారణ చేశారు. ల్యాబ్ సిబ్బందితో శాంపిల్స్ టి-హబ్ కి పంపిస్తున్నారా అని అడిగి రాండమ్ టెస్ట్ లు చేస్తున్నారని ఆరా తీశారు. ర్యాపిడ్ టెస్టులు తప్పనిసరిగా పిఎచ్ సి లో చెయ్యాలని ల్యాబ్ టెక్నీషియన్ ను ఆదేశించారు. రిజిస్టర్ మెయింటెన్ లో పలు సూచనలు చేశారు. విధులు సక్రమంగా నిర్వర్తించాలని రోగులకు వైద్య సేవల విషయం లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి ఎల్లపుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తహసిల్దార్ కార్యాలయం లో రెవెన్యూ సదస్సుల డిస్పోసల్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పెండింగ్ అప్లికేషన్లు త్వరగా పూర్తిచేయాలని తహసీల్దార్ ను ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మండలం లో 393 ఇండ్లు శాంక్షన్ కాగా 225 గ్రౌండింగ్ అయ్యాయని ఏంపిడిఓ కలెక్టర్ కి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు నాట్ స్టార్టెడ్ వారికి స్టార్ట్ చేసే విదంగా చర్యలు తీసుకోవాలి. హౌసింగ్ డి ఈ పర్యవేక్షణ పెండింగ్ ఉందా, పేమెంట్ లు వస్తున్నాయని ఆరా తియ్యగా బ్యాంక్ అకౌంట్ సాంకేతిక సమస్యలు ఉంటే ఈ-కేవైసి చేయించుకోవాలని సూచించారు. మండలకేంద్రం లో బొడ్డు సంతోష ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా ఇంటి నిర్మాణం పూర్తి చెయ్యాలని సూచించారు.వనమహోత్సవం టార్గెట్ ను 100% పూర్తి చెయ్యాలని ఎం పి డి ఓ ను ఆదేశించారు. ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంన్నీ ఆకస్మిక సందర్శించారు. సేల్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. రైతుకి భూమి ప్రకారమే ఎరువులు అందజేయాలని తెలిపారు. రైతులకు ఎరువులు అదికంగా వాడకూడదని దాని వల్ల ఆరోగ్యం పాడవుతుందనీ తెలిపారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ కృష్ణ మోహన్, ఎంపిడిఓ బాలయ్య, ఎంపిఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# జగ్గారెడ్డి కుమార్తెకు 1.25 లక్షల పట్టు చీర బహుకరణ

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ సంగారెడ్డి :**



టిపిసిసి ప్రెసిడెంట్ జగ్గారెడ్డి టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ల కూతురు జయరెడ్డి వివాహం సందర్భంగా 1.25 లక్షల రూపాయల పట్టు చీరను కాంగ్రెస్ యువ నాయకుడు పోలీస్ కృష్ణ బహుకరించారు. బుధవారం నాడు సంగారెడ్డి పట్టణంలోని తమ స్వగృహంలో నిర్వహించిన పెళ్లి కూతురు చేసే కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కృష్ణ పట్టు చీరను బహుకరించి నిర్మల జగ్గారెడ్డి ల పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. తనను అన్ని విధాలుగా వెన్నుతట్టి ప్రోత్సహించిన, ఇబ్బందుల్లో సహాయ సహకారాలు అందించిన నాయకుడు జగ్గారెడ్డి అని తెలిపారు. దేశ రాజకీయాల్లో జగ్గారెడ్డికి ప్రజల్లో ప్రత్యేక అభిమానం ఉందని, ఎంతో మందినీ ఇబ్బందుల్లో ఆదుకున్న మంచి మనసున్న మనిషి జగ్గారెడ్డి అని అన్నారు. జగ్గారెడ్డి కూతురు జయారెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని మనస్పూర్తిగా కోరుతున్నట్లు ఆకాంక్షించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్‌హైమావతి

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**



జిల్లా పరిధిలోని కొండపాక మండలకేంద్రంలో బుధవారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేసి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్ మరియు లీవ్ లెటర్లు, ఓ పి రిజిస్టర్, ఫార్మసీ రిజిస్టర్ వెరిఫై చేశారు. నోటి మాటతో సెలవు మంజూరు చేయవద్దని తప్పనిసరిగా లెటర్ పెట్టాలని డాక్టర్ శ్రీధర్ ను ఆదేశించారు. మండలంలో ఆయుష్ డిపార్ట్మెంట్ చేస్తున్న ఆక్టివిటీస్ గురించి ఆరా తీసి యోగా వల్ల బెనిఫిట్స్ తెలుపుతూ ఎక్కువ మంది పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయుష్ డాక్టర్ రజినీ తెలిపారు. ల్యాబ్ లో రోజు వారిగా ఎన్ని పరీక్షలు, ఎక్కువ ఏలాంటివి వస్తాయని విషయాలు ఆరా తీసి సీజనల్ వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించడానికి అన్ని పరికరాలు ఉంచుకోవాలని తెలిపారు. మెడిసిన్ అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలి. లోపల ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని అటెండర్ కు తెలిపారు. పిహెచ్సి బయట గ్రామపంచాయతీ వర్కర్స్ తో శుభ్రం చేసుకోవాలని డాక్టర్ ను ఆదేశించారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివి

**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ కిషన్, జిన్నారం తాసిల్దార్ దేవదాస్ కార్యాలయ అధికారులు సిబ్బందితో కలిసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ... తెలంగాణ భావజాల వ్యాప్తికే తన జీవితాన్ని ధారబోసిన మహనీయుడు జయశంకర్ సార్ అని కొనియాడారు.మలిదశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను సహకారం చేసేందుకు కడదాక పోరాడిన ఉద్యమకారుడని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలుగుతున్న నేటి తరుణంలో తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడటానికి జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తిని, సిద్ధాంతాలను భావితరాలకు అందించాల్సిన ఆవశ్యకత ఇప్పుడు ఎంతగానో ఉంది అని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున స్వామి, ఆర్వో నర్సింలు ,బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు, ఉద్యోగులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ

# పనులు పూర్తి చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్....... గరిమా అగ్రవాల్....



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

జిల్లాలోని పిఎచ్ సి, బస్తి దావఖాన, సిఎచ్ సి, సబ్– సెంటర్ లలో మేజర్ మైనర్ రిపేర్లు మరియు నిర్మాణం లో ఉన్న భవనాల పనుల పురోగతి గూర్చి మెడికల్ ఆఫీసర్లు, పంచాయతీ రాజ్ ఇంజనీర్, మున్సిపల్ ఇంజనీర్ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ బుధవారం రోజున సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తోటపల్లి, వర్గల్, గట్ల మల్యాల పి ఎచ్ సిలు, కొన్ని సబ్ సెంటర్ లు భవనాలు పూర్తి అన్ని సౌకర్యాలు సమకూర్చి ప్రారంభానికి సిద్ధం చెయ్యాలని డిఎం అండ్ ఎచ్ఓ కీ తెలిపారు. 15 వ ఫైనాన్స్ కమిషన్ నుండి శాంక్షన్ అయిన బడ్జెట్ నుండి పి ఎచ్ సి లో మేజర్–మైనర్ రిపేర్లు, ఎలక్ట్రిక్, రూఫ్ లీకేజీ, మరుగుదొడ్ల రిపేర్లు, కాంపౌంట్ వాల్, వాటర్ ప్రాబ్లం ఇతరత్రా శాంక్షన్ అయిన పనులకు బడ్జెట్ ప్రకారం వేగంగా పూర్తి చెయ్యాలని ఏఈ లకు తెలిపారు. కాంట్రాక్టర్ లు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు చేసేలా ఎల్లపుడు మానిటర్ చెయ్యాలి. కాంట్రాక్టర్ లు పనులు ఆలస్యం చేస్తున్న పి ఎచ్ సి లను ఈఈ విసిట్ చేసి పనులు మొదలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పనులు పూర్తి కాగానే కాంట్రాక్టర్ దగ్గరినుండి యూసీ సర్టిఫికెట్ తీసుకోవాలని లేనియెడల ఫైనల్ పేమెంట్ ఇవ్వకూడదని ఈ ఈ కి తెలిపారు. చిన్న చిన్న పనులు 15 రోజుల్లో అన్ని రిఫర్లు పూర్తి చెయ్యాలన్నారు. పి ఎచ్ సి లలో ఎల్లపుడు శుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ లు ఎల్లపుడు మానిటర్ చెయ్యాలని బయట చుట్టూ క్లీన్ చేయడానికి గ్రామపంచాయతీ సిబ్బందితో చేయించుకోవాలని తెలిపారు. మున్సిపల్ లో ఉన్న బస్తి దావఖాన లో ఆవరణలో మున్సిపల్ అధికారులు శుభ్రం చేయించాలని మున్సిపల్ ఇంజనీర్ లకు తెలిపారు. పనులు మొదలవ్వని సబ్ సెంటర్ లకు భూమి సమస్య ఉన్నట్లయితే ఆయా మండల తహసీల్దార్ కి ప్రపోజల్ పంపాలని సబ్ సెంటర్ అవసరం లేని చోట తొలగించాలని తెలిపారు. సీజనల్ వ్యాధులైనా మరియు డెంగ్యూ కేసులైన అప్రమత్తంగా ఉండాలని కేసులు వచ్చిన ప్రాంతాల్లో పక్కా ప్రణాళికతో హౌస్ టు హౌస్ ఫీవర్ సర్వే ఫ్యాగింగ్, స్ప్రేయింగ్ చేయించాలని అలాగే గ్రామాల్లో, మున్సిపల్ వార్డ్ లలో డ్రై డే సక్రమంగా నిర్వహించాలని మెడికల్ ఆఫీసులకు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారీ ధనరాజ్, పంచాయతీ రాజ్ ఇంజనీర్ ఈఈ శ్రీనివాస్, ఎస్ ఈ చిరంజీవులు, టీజీ ఏంఐడిసి ఈఈ తదితరులు పాల్గొన్నారు.



# రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా నర్సింలు..



**పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్**

పెద్ద శంకరంపేట మండల రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా సాంబయ్య గారి నరసింహులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. బుధవారం పెద్ద శంకరంపేట లోని రిటైర్డ్ ఉద్యోగుల కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎన్నికల అధికారి శ్యాంసుందర్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.. అధ్యక్షులుగా ఎస్ నర్సింలు.. సెక్రటరీగా జి మోహన్ కోశాధికారిగా పి దశరథ్ అసోసియేటెడ్ అధ్యక్షులుగా జి వెంకటరమణ వైస్ ప్రెసిడెంట్ లు గా అంజయ్య సుశీల జాయింట్ సెక్రటరీగా నారాయణ ఆర్గనైజింగ్ సెక్రటరీగా స్వరూప పబ్లిక్ సెక్రెటరీగా పురుషోత్తం తదితరులను ఎన్నుకున్నారు..

## ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమానికి ప్రాణంగా జీవించిన మహానీయుడు: ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డిమేజర్ న్యూస్.**

తెలంగాణ రాష్ట్ర సాధనలో తన జీవితం అంకితమిచ్చిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు మరియు మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం నాడు సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా, ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పార్టీ శ్రేణులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "తెలంగాణ కోసం అంతులేని త్యాగాలు చేసిన జయశంకర్ సార్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన అభివృద్ధిని చూడకపోవడం బాధాకరం," అని అన్నారు. కేసీఆర్ గారి నాయకత్వంలో దశాబ్ద కాలంలో జరిగిన ప్రగతిని చూసి జయశంకర్ సార్ గర్వపడే వారు అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ విజేందర్, పట్టణ అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, డా. శ్రీహరి, చక్రపాణి, సుధీర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామప్ప, అశ్విన్, శంకర్ గౌడ్, ఎర్రోళ్ల చిన్న, ఆంజనేయులు, వెంకటేష్ గౌడ్, అఖిల్, మహిపాల్, నారాయణ యాదవ్, శివ, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అవసరాల నిమిత్తం మాత్రమే యూరియాను వాడుకోవాలి

### - డిఏవో స్వరూప రాణి.



**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

వ్యవసాయ అవసరాల నిమిత్తం మాత్రమే యూరియాను వాడుకోవాలని, ఎవరైనా బ్లాక్ మార్కెటింగ్ గాని పరిశ్రమల అవసరాలకు వాడినట్టయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఏవో స్వరూప రాణి అన్నారు. బుధవారం వ్యవసాయ శాఖ, రెవిన్యూ శాఖ, పోలీస్ శాఖ ల ఆధ్వర్యంలో రూరల్ మండలం, నారాయణ రావు పేట మండలాల పరిధిలో ఉన్న కోళ్ల దాన పరిశ్రమలు, రైస్ మిల్, పౌల్ట్రీ ఫార్మ్ లలో తనిఖీ లు నిర్వహించారు. దానా తయారీలో వాడుతున్న పదార్థాల వివరాలన్నిటిని సంచులపై ముద్రించాలని, ఈ దానాలో వాడే పదార్థాలను తప్పనిసరిగా సమాచార పత్రాన్ని వాడుతున్న కస్టమర్లకు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల వ్యవసాయ అధికారి నరేష్ ,నారాయరావుపేట మండల వ్యవసాయ అధికారి పరశురామ్ రెడ్డి, ఏఈవోలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ జయంతి వేడుకలు

**ఆచార్య జయశంకర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించిన బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యార్థులు.**



**సూర్య టేక్మాల్ మేజర్**

ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయులు, తెలంగాణ ఉద్యమ మార్గదర్శకులు, స్వరాష్ట్ర సాధనలో ప్రత్యేక పాత్ర పోషించిన ఉద్యమకారులు, నేటితరం ప్రజానీకానికి ఆదర్శప్రాయులు ఆచార్య జయశంకర్ సార్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప అకొనియాడారు. ఆచార్య జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో చౌరస్తా లో పలు పార్టీల నాయకులు విద్యార్థులు కళాశాల ఆధ్యాపకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు అన్ని రంగాలలో వెనుకబడి పోతున్నారని, నిధులు, నీళ్లు , నియమకాలలో తీవ్ర అన్యాయం జరుగుతుందనే విషయాన్ని గ్రహించిన ఆచార్య జయశంకర్ సార్ ఎలాగైనా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవాలనే దృఢ నిశ్చయంతో తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకులు అయ్యారని గుర్తు చేశారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా మాజీ సీఎం కేసీఆర్ తో పాటు లక్షలాదిమంది తెలంగాణ ఉద్యమకారులు, మేధావులతో కలిసి తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడపడంలో ఆయన పోషించిన పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. తెలంగాణ తలెత్తి నిలవాలంటే ఆచార్య జయశంకర్ సార్ ఆశయాలు నెరవేరాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ తొలి ఉద్యమ సమయంలో నాటి నుంచి స్వరాష్ట్రాన్ని సాధించుకునే అంతవరకు ఆయన పోరాటపటిమ నేటితరం నాయకులకు, ప్రజానీకానికి ఆదర్శనీయమని అభిప్రాయపడ్డారు. ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, ముల్కీ నాన్ ముల్కీ అనే నినాదాలతో మొదటి దశ తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర లక్షలాదిమంది తెలంగాణ ప్రజలను జాగృతం చేసిందని చెప్పారు. మహా మేధావి అయిన ఆచార్య జయశంకర్ సార్ జయంతి సందర్భంగా అన్ని వర్గాల ప్రజలు ఘన నివాళులర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప. జిల్లా యువత కార్యదర్శి నాయకోటీ భాస్కర్,మాజీ ఎంపిటిసిలు కమ్మరి సిద్దయ్య .సురేందర్ రెడ్డి మాజీ మండల కోప్షన్ మజ్జార్.మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య, నాయకులు సుబేధర్ సురేష్.మహేందర్ డా.సాయి.ఎల్లుపేట రాజు, బొబ్బిడ °సుధాకర్. సాయిలు. సత్యం. చంద్రశేఖర్.సుభాష్ .యాదయ్య. విద్యార్థులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు కరపత్రాలను అందించిన బిజెపి నాయకులు

**రామాయంపేట మేజర్ న్యూస్**



మహా సంపర్క్ అభ్యాన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు పిలుపుమేరకు నిజాంపేట మండల కేంద్రంలో బుధవారం మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభ్యాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ మన భారత దేశప్రధాని నరేంద్ర మోడీచేసిన పనులను ప్రజలకు వివరించేందుకు గడపగడపకు తిరుగుతూ బిజెపి పార్టీ చేస్తున్న సంక్షేమపథకాలను ప్రజలకు వివరిస్తున్నామన్నారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో బిజెపి నాయకులను గెలిపించుకుంటామని నరేంద్ర మోడీకి గిఫ్ట్ గా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నరేష్ మహంకాళి, సిద్ధరామరెడ్డి ,ప్రశాంత్ గౌడ్,సందీప్ గౌడ్,జాల పోచయ్య,ప్రణయ్,సుధాకర్, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర 4వ మాసభల పోస్టర్ ఆవిష్కరణ

**చేర్యాల :**



త్యాగాలు, పోరాటాల చరిత్ర కలిగిన గొప్ప పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ అన్నారు. సిపిఐ చేర్యాల మండల సమితి ఆధ్వర్యంలో ఈనెల 19 నుండి 22వ తేదీ వరకు జరుగబోయే సీపీఐ 4వ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ కార్యాలయంలో గోడ పోస్టర్లను ఆవిష్కరణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆవిర్భవించిన కష్టజీవులకు ఏ సమస్య వచ్చినా నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ప్రజా సమస్యల పరిష్కారమే ఏకైక లక్ష్యంగా ఆవిర్భవించిన సిపిఐ పార్టీ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రజా ఉద్యమాల పార్టీ అని, ఇది దేశంలోని పేదలకు, శ్రామిక వర్గాలకు అండదండగా నిలిచిన రాజకీయ శక్తి అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో జరుగుతున్న 4వ మహాసభలు ప్రజా సమస్యలపై చర్చించే ఒక ముఖ్యమైన వేదిక అవుతాయని తెలిపారు. సీపీఐ నాయకులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, కత్తుల భాస్కర్ రెడ్డి, పొన్నబోయిన మమత, నంగి కనకయ్య, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, సుంకోజు రజిత, బూరుగు సత్తయ్య గౌడ్, సత్తాల మహేష్, దాసరి హరిబాబు, మ్యాక యాదయ్య, నర్సిరెడ్డి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు ఎంతో మేలు.

**చేర్యాల :-**

తల్లిపాలు బిడ్డకు ఎంతో మేలు అని రాంపూర్ అంగన్వాడి ఉపాధ్యాయురాలు బండ సుజాత పేర్కొన్నారు. మండలంలోని రాంపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయురాలు బండ సుజాత మాట్లాడుతూ. తల్లిపాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయని,పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లి ముర్రుపాలు తాగించాలని సూచించారు. అలా పడితేనే బిడ్డ సంపూర్ణ అరోగ్యంతో పాటు తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటుందని,ల బిడ్డ పుట్టిన తర్వాత ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే అందించాలని తెలిపారు. ఆరునెలల తర్వాత అనుబంధ ఆహారంతోపాటు తల్లిపాలు కూడా అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేణు, ఉపాధ్యాయురాలు నందిని, గర్భిణీ బాలింతలు, విద్యార్థుల తల్లిదండ్రులు, కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేట ప్రభుత్వాసుపత్రిని తనిఖీ చేసిన డిసిహెచ్ఎస్ సంగారెడ్డి



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేటలోని ప్రభుత్వాసుపత్రిని బుధవారం డిసిహెచ్ఎస్ సంగారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు సిబ్బంది సమయపాలన పాటించాలని అదేవిధంగా మెనూ ప్రకారం రోగులకు భోజనం ఏర్పాటు చేయని కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు మరియు కాంట్రాక్ట్ రద్దు చేస్తామని హెచ్చరించారు. జూలైలో డెలివరీ ల శాతం తగ్గడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

# ఎండు గంజాయి పట్టివేత

**మునిపల్లి సూర్య మేజర్ న్యూస్:**

కర్ణాటక రాష్ట్రం బీదర్ నుంచి హైదరాబాద్ కు అక్రమంగా తరలిస్తున్న ఎండు గంజాయిని కంకోల్ టోల్ ప్లాజా వద్ద ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ అధికారులు పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ జిల్లా అధికారి నవీన్ చంద్ర ఆదేశాల మేరకు బుధవారం నాడు అక్రమంగా ఎండు గంజాయి సరఫరా చేస్తున్నట్టు నమ్మదగిన సమాచారం మేరకు మునిపల్లి మండలం కంకోల్ టోల్ ప్లాజా వద్ద ఎక్సైజ్ అధికారులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఇదే క్రమంలో ఓ కారుపై అనుమానం వచ్చి తనిఖీ చేయగా అందులో 1.45కేజీల ఎండు గంజాయి ఉన్నట్టు వారు గుర్తించారు. ఇస్నాపూర్ చెందిన విరేష్, సాయి కిరణ్ రెడ్డి మరియు రాహుల్ అనే ముగ్గురు వ్యక్తులు అక్రమంగా ఎండు గంజాయిని కార్ లో బీదర్ నుండి హైదరాబాద్ కు తరలిస్తున్నట్టు వారు ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు. వారి వద్ద నుండి 1.145 కేజీ ఎండు గంజాయిని, స్విఫ్ట్ కార్, 04 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని సంగారెడ్డి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు తరలించినట్టు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో డిటిఎఫ్ ఎస్సై హనుమంతు, కానిస్టేబుల్స్ అంజిరెడ్డి, అరుణజ్యోతి, శివ, రాజేష్ తదితరులు ఉన్నారు.

# తూప్రాన్ మున్సిపాలిటీలో ఇంటింటికి ఆరు మొక్కలు పంపిణీ

**తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి**



**తూప్రాన్ మేజర్ న్యూస్**

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 10 వ బ్రాహ్మణపల్లి 11 వార్డులో వనమహోత్సవం భాగంగా 50వేల మొక్కల పంపిణీ చేయాలని టార్గెట్ మున్సిపాలిటీ పరిధిలోని ఒక్కొక్కరికి ఆరు మొక్కలు చొప్పున ఇంటింటికి పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మనోత్సవంలో భాగంగా ప్రతి ఇంటికి 6 మొక్కలు చొప్పున పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు, అలాగే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ఆ మొక్కలను పూర్తి సంరక్షించే బాధ్యత తీసుకోవాలని అప్పుడే ఆ మొక్కలను పెద్దగాయి కాలుష్యం లేకుండా మంచి చల్లటి గాలిని ఇస్తుందని ఆయన పేర్కొన్నారు, తూప్రాన్ పట్టణంలోని సీజన్ వాదులు రాకుండా వార్డులో శుభ్రంగా ఉంచుకోవాలి ప్రజలకు అవగాహనపట్టణంలోని పలు వార్డులలో మున్సిపల్ కమిషనర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వార్డులో ఇంటింటికి తిరుగుతూ ఇంటి ముంగట ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించుకోవాలని వర్షాకాలం కావడం వల్ల సీజన్ వ్యాధులు డెంగు, మలేరియా, మొదలగు అంటు వ్యాధులు రాకుండా ముందస్తుగా ప్రతి ఇంటిని శుభ్రంగా ఎట్లా ఉంచుకుంటామో ఇంటి ముందు హౌస్ లు , ఎక్కడబడితే అక్కడ నీటిని నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని శుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే ఆరోగ్యవంతంగా ఉంటారని మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది మధు, మన్నె భాస్కర్, తదితరులు పాల్గొన్నారు,

# నర్సాపూర్ రెడ్డిపల్లి పీహెచ్ సీ వైద్య సేవలు బేష్

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి



నర్సాపూర్ రెడ్డి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని వేగం పెంచాలని, సత్ఫలితాలను ఇచ్చే దిశగాప్రత్యేక పాశుద్ధ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. నర్సాపూర్ రెడ్డిపల్లి గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన. పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఓపి రిజిస్టర్ డెలివరీ రిజిస్టర్, మందుల స్టాక్ వివరాలు, సుదీర్ఘంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ. పురోగతిని పరిశీలించి త్వరితగతిన ఇండ్లు నిర్మించుకోవాలని ప్రభుత్వం దశలవారీగా బిల్లు జమ చేస్తారని సొంతింటి కల నెరవేర్చుకోవాలని లబ్ధిదారులకు . పలు సూచనలు చేశారు. అనంతరం రెడ్డిపల్లి గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను కలెక్టర్ పరిశీలించి డ్రై డే యాక్టివిటీ పటిష్టంగా అమలు కావాలని నీరు నిలవ ఉండకూడదని, దోమలు లార్వాలు వృద్ధి చెందకూడదని, మలేరియా డెంగ్యూ జిల్లాలో దరిదాపులు కూడా రాకూడదని ప్రజారోగ్యాన్ని రక్షించడంలో నిరంతరం శ్రమించాలన్నారు. నీరు నిల్వ ఉన్న పాత టైర్లు, గోళాలు, ఆయన పరిశీలించి దగ్గరుండి వాటిని కాళీ చేయించారు. క్యూలెక్స్ ఎనాపిల్స్ దోమల వల్ల మలేరియా డెంగ్యూ జ్వరాలు . సోకుతాయని తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి , ఎంపీడీవో ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# ఆగస్ట్ 15 న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి




ఆగస్ట్ 15 న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారుజిల్లా కలెక్టర్ కార్యాలయం లోని ప్రజావాణి సమావేశ మందిరం లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ కార్యాలయంలో యధావిధిగా జెండా వందనం ఉంటుందని, ముఖ్యమైన కార్యక్రమం మెదక్ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో వేదిక,వి.ఐ.పి.లు, అధికారులు,మీడియా,ఇతరులకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు. పరేడ్ మైదానంలో త్రాగు నీరు,పారిశుధ్య ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.ముఖ్య అతిథి సందేశం రూపొందించేందుకు ఆయా శాఖలు సాధించిన ప్రగతి నివేదికలు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి పంపించాలని అన్నారు.పట్టణం లోని ముఖ్య కూడళ్లు,ప్రభుత్వ కార్యాలయాలు విద్యుత్ దీపాలంకరణ తో అలరించాలని అన్నారు.వ్యవసాయ,ఉద్యాన,జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ, విద్యాశాఖ స్టాల్స్ ఆయా శాఖలు సాధించిన ప్రగతి ని తెలుపుతూ ఏర్పాటు చేయాలని అన్నారు.ఎస్.పి.పోలీస్ బందోబస్తు,గార్డ్ ఆఫ్ ఆనర్ ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డి.ఈ.ఓ.ను ఆదేశించారు. ఆయా శాఖలు ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు ప్రతి డిపార్ట్మెంట్ సంఖ్య,ప్రతిపాదిత ఉత్తమ పని తీరు కనపరిచిన ఉద్యోగుల వివరాలు కలెక్టరేట్ కార్యాలయం కు పంపించాలని అన్నారు.మెడికల్, ఏమర్జెన్సీ వైద్య సేవలు అందించేందుకు వైద్య బృదం ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు.నిరంతర విద్యుత్ సరఫరా, లైటింగ్,జనరేటర్ ఏర్పాటు చేయాలని ఎస్.పి.డి.సి.ఎల్.అధికారిని ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్ డిఆర్ఓ భుజంగరావు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# బాధ్యతల నుంచి తప్పుకుంటాం

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి

శ్రీ కోదండ రామాలయ పరిరక్షణ కోసం బాధ్యతల నుంచి తప్పుకునేందుకు తాము సిద్ధం గా ఉన్నామని రామాలయ కమిటీ చైర్మన్ బండ నరేందర్ స్పష్టం చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రజలు, భక్తులు, దాతల సహకారంతో ఆలయ అభివృద్ధికి కమిటీ కృషి చేసిందన్నారు. ఆగమశాస్త్రాల ప్రకారం ఎలాంటి లోటు పాట్లు లేకుండా నిత్య పూజలు నిర్వహించామన్నారు. ఆలయానికి సంబంధించిన ప్రతి పైసా లెక్క రాసి ఉందని, ఇందులో ఎలాంటి సందేహం అవసరం లేదన్నారు. ఎవరూ ఎప్పుడు లెక్కలు అడిగినా చూపించేందుకు తాము సిద్ధంగా ఉన్నావ న్నారు. కమిటీకి భక్తులు, అన్ని రాజకీయ పార్టీలు సమానమేనని, కొందరు తమపై తప్పుడు ప్రచారం చేశారన్నారు. దయచేసి రామాలయాన్ని ఎండోమెంట్ నుంచి కాపాడాలని రాజకీయ పార్టీలతోపాటు స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్రవు, ఎంపి రఘు నందన్రావుకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆలయ అర్చకులు భాష్యం మధుసూదన్ చార్యులు, వేద పండితులు కృష్ణవ సూర్తి, కమిటీ సభ్యులు, మల్లేశం, పురుషోత్తం, శ్రీనివాస్, బద్రినాథ్ ,బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు

# ఏపీఎంగా నర్సింలు బాధ్యతలు స్వీకరణ

మునిపల్లి సూర్య మేజర్ న్యూస్ :



మండల ఏపీఎంగా నర్సింలు బుధవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఈయన సదాశివపేటలో ఏపీఎంగా పని చేసి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు మునిపల్లి ఏపీఎంగా పని చేసిన బాగయ్య ఝరాసంగం మండలానికి బదిలీపై వెళ్లారు. నూతన ఏపీఎం నర్సింలును ఐకెపి సీసీలు శివయ్య, ప్రభు, మోహన్తదితరులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# తల్లిపాలు శిశువుకు అమృతం లాంటివి

సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్:



తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి ఆధారం అని, అప్పుడే పుట్టిన శిశువుకు తల్లిపాలు పట్టించడం వల్ల రోగ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యవంతులుగా ఉంటారని సిడిపిఓ శారద అన్నారు. పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని గుర్రాలగొంది గ్రామ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు, సామూహిక సీమంతాల కార్యక్రమానికి సూపర్వైజర్ వసంత, డాక్టర్ స్నేహ లతో కలిసి ఆమె పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను ఆరోగ్యానికి తల్లిపాలే ప్రథమ ఔషధమని వివరించారు. తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని, తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వల్ల తల్లికి రొమ్ము క్యాన్సర్ రాకుండా నివారించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సాయమ్మ, అంగన్వాడి టీచర్లు పిట్ల రేణుక, మట్టే చిలుక, బెజ్జం అంజమ్మ,గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ వర్ధంతి వేడుకలు



తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని మాజీ కౌన్సిలర్ భరత్ ఆధ్వర్యంలో గద్దర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా గద్దర్ చార్జ్ దగ్గర గద్దర్ వర్ధంతి వేడుకలను పూలమాలతో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కొల్లూరు సత్తయ్య మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కొత్తపల్లి జయశంకర్ జన్మదిన వేడుకలు

రామచంద్రపురం మేజర్ న్యూస్

తెల్లపూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జన్మదిన ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కమీషనర్ అజయ్ కుమార్ రెడ్డి డి డి ఈ సత్యనారాయణ గారు, ఏఈ సాయి మౌనిక ,మేనేజర్ అఖిల్ కుమార్ మరియు ఆఫీస్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు